క్లుప్తంగా

ఉచితంగా చీరలు పంపిణీ

తాడేపల్లిరూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని తాడేపల్లి రూరల్ పరిధిలోని డోలాస్‌నగర్‌లో ఫోర్ కార్నర్స్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు బుర్రా ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం డేవిడ్‌రాజు చేతుల మీదుగా మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. బేతపూడి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు గాదె వరలక్ష్మి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

హిందీ ఉపాధ్యాయులకు సన్మానం

మంగళగిరి: నగర పరిధిలోని ప్రైవేటు హిందీ ఉపాధ్యాయులు 8, 9, 10 తరగతుల్లో హిందీలో విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం నిర్వహించారు. జీవీఆర్ ఆచార్యులు జయంతి సందర్భంగా రెండు దశాబ్దాలుగా హిందీలో సేవలు అందించిన వారిని జీవీఆర్ హిందీ సేవా పురస్కార్ పేరుతో నగరంలోని సీకే జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సన్మానించారు.

అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మంగళగిరి: అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా వారోత్సవాలను నిర్వహించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని ఆటోనగర్‌లో కల ఎమ్మెల్యే కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

230 మందికి వైద్య పరీక్షలు

ఫిరంగిపురం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ జె.మురళీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ మేడా బాబు ప్రారంభించారు. శిబిరంలో 230 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు సందీప్, ఇంద్రాణి, సుధీర్, ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుకాణంలో చోరీ

మంగళగిరి: నగరంలోని సీకే ఉన్నత పాఠశాల ఎదుట గల శ్రీ హనుమాన్ సాల్ట్ జనరల్ స్టోర్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు షాపు షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణంలోని రూ.లక్ష నగదును దోచుకెళ్లినట్లు యజమాని ఎం పూర్ణ చంద్రరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన పట్టణ ఎస్‌ఐ మహేంద్ర తన సిబ్బందితో సంఘటనా ప్రాంతానికి చేరుకుని క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్ యజమానిపై దాడి

మంగళగిరి: నగర పరిధిలోని యర్రబాలెం శర్మ దాబా హోటల్ యజమానిపై పలువురు దాడికి పాల్పడ్డారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... శర్మ దాబా యజమాని సచిన్ శర్మపై నవులూరుకు చెందిన ఓ హత్య కేసులో ప్రధాన నిందితుడు తోట పానకాలు, ఏసు, శ్రీను, గోపిలతోపాటు మరో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి యర్రబాలెం స్పెన్సర్ సెంటర్‌లోని శర్మ దాబాకు వచ్చి యజమాని సచిన్ శర్మపై దాడికి పాల్పడగా తలకు గాయమైంది. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ కె.చిన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలు విభాగాల సచివాలయ సిబ్బంది పాల్గొని ఆయా శాఖలు, పథకాలు గురించి వివరించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ ప్రారంభించారు. సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యులు డి.అనూరాధ, ఎస్.లక్ష్మి, గాంధీ బుడే, కోఆప్షన్ మెంబర్ షేక్ సుభాని, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ హబీబుల్లా, మీరా, కార్యదర్శులు ఏకేబాబు, మధు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

మంగళగిరి: నగర పరిధిలోని కురగల్లులో అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపారు. కురగల్లుకు చెందిన కె శివశంకరరావు తన నివాసంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం ఆకస్మిక దాడి నిర్వహించి 34 క్వార్టర్ సీసాలు, 3 ఫుల్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు శివశంకరావును అదుపులోకి తీసుకుని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు.

ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ అంబేడ్కర్

- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు
- నగరంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన విగ్రహ పరిరక్షణ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, ఎస్సీ కమిషన్ సభ్యుడు బసవరావు



తుళ్లూరు మండలం వెలగపూడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్

మంగళగిరి: ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. శుక్రవారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నగరంలోని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు కూడళ్లల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నగరంలోని ఆటోనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంతోపాటు కొత్త బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహ సెంటర్, పాతమంగళగిరి అంబేడ్కర్ నగర్, నవులూరులోని అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కట్టెపోగు బసవరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు నిమ్మకాయల రాజనారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లాంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాతమంగళగిరిలో యువకులు భారీ ద్విచక్రవాహన ర్యాలీతో ఎమ్మెల్యే ఆర్కేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగర కమిషనర్ యు శారదాదేవి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా కార్యదర్శులు ఈపూరి ఆదామ్, దాసరి వీరయ్య, మల్లవరపు సుధారాణి, మాజీ కౌన్సిలర్ కలకోటి స్వరూపరాణి, బెజ్జం రాజాజీ, పార్టీ నాయకులు ఎండీ ఫిరోజ్, ఆకురాతి రాజేష్, దేవళ్ల సుబ్బారావు, దేవళ్ల పద్మ, వడ్డేశ్వరపు రజనీకాంత్, మున్నంగి వివేకానందరెడ్డి, గుంటి విజయలక్ష్మి, వనమా గీతాదేవి, అంజనేయులు, రాంబాబు, థామస్, తాడిబోయిన సురేష్, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, కృష్ణ కిషోర్, కురగంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో...

నగర పాలక సంస్థ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎస్సీ కమిషన్ సభ్యుడు కట్టెపోగు బసవరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, కమిషనర్ యు శారదాదేవిలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆర్వో బాబూరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో..

నగర పరిధిలోని ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్పీ డీఐజీ సీహెచ్ వెంకటేశ్వర్లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఈఎస్ సాయిప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు దేవానంద్, హనుమంతు, మల్లికార్జునరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నగరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఇందుపల్లి రామారావు, కలకోటి నాగేశ్వరరావు, ఇందుపల్లి బోసుబాబు, అద్దేపల్లి నాగేశ్వరావు, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ రైట్స్ యాక్స్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, గరికముక్కు డేవిడ్ , దళిత, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరంలో ఐబీఎస్ ప్రెస్‌క్లబ్‌లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

నవులూరులో..

నగర పరిధిలోని నవులూరులో నూతనంగా ఏర్పాటు చేసిన కారుమంచి వెంకటసుబయ్య మార్గాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావులు ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నగర పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహం సెంటర్ నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ప్రధాన రహదారిని రూ.1.12 కోట్లతో అభివృద్ధి పరచి బాబూ జగ్జీవన్ రామ్ మార్గంగా నామకరణం చేసి ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. సెంటర్‌లో అంబేడ్కర్, మహాత్మ గాంధీ, బాబూ జగ్జీవరామ్, మదర్ థెరిస్సా, అబ్దుల్ కలామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈపూరి ఆదామ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు హన్నన్, నగర కమిషనర్ యు శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ పోస్టాఫీస్‌లో...

డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని హెడ్ పోస్టాఫీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ డైరెక్టర్ కట్టెపోగు బసవరావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ ఎం నరసింహారెడ్డి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి శ్రీనివాసరావు, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో...

నగరంలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్, నాయకులు క్రాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, నగర కమిషనర్ శారదాదేవిలు పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఏకలవ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాలళులర్పించారు. అనంతరం కుంచనపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, సోషల్ మీడియా అధ్యక్షులు మేకా వెంకటరామిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి చిలుకోటి శ్రీనివాస మధు, కిషోర్ భూపల్లి, నాయుడు, మాజీ ఎంపీటీసీ గాలయ్య, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ రోజా, దర్శి విజయశ్రీ, ఏసు, రవిసాగర్, దర్శి శ్రీను, టైలర్ సురేష్, రెహమాన్, కొండా అంబారావు తదితరులు పాల్గొన్నారు. కుంచనపల్లిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మిరియాల రాంబాబు, మాజీ సర్పంచ్‌లు బిరుదుగడ్డ చిలకయ్య, గడ్డం తాతయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ అమరానాగయ్య, మాజీ ఎంపిటిసి చాగంటి బాపిరెడ్డి, తిరుమలరెడ్డి, డేవిడ్, కొండా వీరేంద్రరెడ్డి, యస్ఐ. సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏపీఎస్పీ బెటాలియన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కుంచనపల్లిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

కుంచనపల్లిలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దళితవాడలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేవీపీఎస్ గుంటూరు జిల్లా కన్వీనర్ నల్లపు కిషోర్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, అమ్మిశెట్టి రంగారావు, సీపీఐ మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, అంబేడ్కర్ యూత్ నాయకులు మారుమాక అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల తహసీల్దార్ కార్యాలయంలో...

దుగ్గిరాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లేశ్వరి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో....

దుగ్గిరాల పోలీస్‌స్టేషన్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీపీఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వి. సాంబశివరావు, యస్.యోగేశ్వరరావు, ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దుగ్గిరాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వల్లభనేని సాంబశివరావు, సైమన్ కిషోర్, కుర్రా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ విశ్వవిద్యాలయంలో....

తాడేపల్లి రూరల్‌పరిధిలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వీసీ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎంసీహెచ్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, వివిధ విభాగాల డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేడికొండూరు: ప్రపంచ మేధావిగా, రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. పేరేచర్లలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్న, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోటా బాజి, బుర్రా సుబ్బారెడ్డి, అబ్బాస్ ముత్యాల బాలస్వామి మన్నవ రాజేష్, గండికోట రసూల్, ఉడతా శ్రీనివాసరావు, సుభాని, తమనంపల్లి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేశారు. విజ్ఞానపురం పంచాయతీ కార్యాలయంలో, శాంతిపేట ప్రాంతాల్లో బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, వైస్ ఎంపీపీ డి.చంద్రం, సర్పంచ్ మేడా బాబు, మార్పుల శివరామిరెడ్డి, షేక్ అబ్దుల్ గఫార్, కె.చిన్నపురెడ్డి, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, పి.మరియబాబు, డి.సురేష్, మెల్కియా, పి.జోసఫ్, ఎస్.నాగరాజు, ఎం.సుధాకరరెడ్డి, రంజన్‌బాబు, టి.డేవిడ్, ఎస్.చిన్నప్ప, పి.రఘు, బి.అంజిరెడ్డి, డి.నరేంద్ర, ఇజ్రాయిల్, సీహెచ్ రామమోహన్‌రెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, కె.రామారావు, పి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

నుదురుపాడులో..

గ్రామంలోని పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ మస్తాన్‌వలి రాజ్యాంగ ప్రదాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు, ఐలా సీతారామిరెడ్డి, సర్పంచ్ జి.నాగమల్లేశ్వరి, అప్పిరెడ్డి, సంజీవరెడ్డి, వుల్లారావు, సుధాకరరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రేపూడి: గ్రామంలోని సచివాలయం వద్ద బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి సర్పంచ్ చిట్టా అంజనీదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్టా అంజిరెడ్డి, సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

బీజేపీ మండల అధ్యక్షుడు జి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంఘసేవ చేస్తున్న నిర్మల్ హృదయ్ సేవాసంస్థ, కంద్రి మహిళామండలి వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆకురాతి ప్రసాద్, టి.నరసింహారావులను సన్మానించారు. కార్యక్రమంలో శివారెడ్డి, సీహెచ్ శ్రీనివాసరావు, ఆర్.నారాయణరావు పాల్గొన్నారు.

తాడికొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో కులవివక్షకు తావులేకుండా ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ జగనన్న ఆదర్శ పాలన అందిస్తున్నాడని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని తాడికొండ, తుళ్లూరు మండలాల్లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత తాడికొండ లైబ్రరీ కూడలి, జయభారత్ కాలనీ, బడేపురం ఎస్సీ కాలనీలలోని బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాలతోపాటు తాడికొండ గ్రామ పంచాయతీ, పోలీస్‌స్టేషన్ కూడలిలో అంబేడ్కర్ చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గుడిమెట్ల జ్యోతి, సర్పంచ్ తోకల సరోజినీ, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీలు, బండ్ల పున్నారావు, కొమ్మినేని రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, ముఖ్య నాయకులు తాళ్ల నాగరాజు, కంతేరు సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, తోకల నరసింహారావు, ఎస్సీ నాయకులు మాదాసు ఏసురత్నం, బాకి వెంకటస్వామి, బోడపాటి దర్మరాజు, దేవరపల్లి చినపాములు పాల్గొన్నారు.

తుళ్లూరు మండలంలో....

తుళ్లూరు మండలంలో నిర్వహించిన బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలలో వెంకటపాలెం, తుళ్లూరు కమ్యూనిటీ హాల్ సెంటర్, పీహెచ్‌సీ ఎదుట, పెదపరిమి గ్రామాలలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బండి స్టాలిన్, ఎస్సీ విభాగం నాయకులు శృంగార పాటి సందీప్, ఆరేపల్లి జోజి, బెజ్జం రాంబాబు, తూమూరు రమణారెడ్డి. ఆలోకం సురేష్, కొప్పుల శేషగిరిరావు పాల్గొన్నారు.

మెరుగైన విద్య, వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే
- కుంచనపల్లిలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం



అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీలు మర్రి, మురుగుడు, ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: ఆనాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజలకు రూపాయికే వైద్యం అందించి చరిత్ర సృష్టించారని, నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉచితంగా వైద్యం అందించేందుకు వైద్యశాలలను నిర్మిస్తున్నారని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని కుంచనపల్లిలో రూ.కోటీ 65 లక్షల నిధులతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, కమిషనర్ శారదాదేవిలతో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ తీసుకు వచ్చి కార్పొరేట్ ఆసుపత్రుల్లో పెద్ద పెద్ద వ్యాధులకు ఉచిత వైద్యం అందించారని, ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపల్లెలోనూ, ప్రతి పట్టణంలో అర్బన్ హెల్త్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అందులో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటి వద్దనే వైద్య సేవలు అందేలా చేస్తున్నారని అన్నారు. రూ.15 కోట్లతో 9 అర్బన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో రూ.15 కోట్ల వ్యయంతో మొత్తం తొమ్మిది అర్బన్ హెల్త్ కేంద్రాలను నిర్మించినట్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క సెంటర్‌కు రూ.80 లక్షలు చొప్పున రూ.7.2 కోట్లు కేటాయించగా, మిగిలిన నిధులను నగర పాలక సంస్థ నుంచి కేటాయించి డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్మించామని అన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి ప్రభుత్వ వైద్యులు కిరణ్‌కుమార్, కుంచనపల్లి వైద్యులు నాగేంద్రకుమార్, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, వైఎస్సార్ సీపీ కన్వీనర్ మిరియాల రాంబాబు, మాజీ సర్పంచ్‌లు బిరుదుగడ్డ చిలకయ్య, గడ్డం తాతయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ అమరా నాగయ్య, మాజీ ఎంపీటీసీ చాగంటి బాపిరెడ్డి, ఎస్ఐ.సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

26 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరు కోకోకోలా సమీపంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని మంగళగిరి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రూరల్ ఎస్‌ఐ రమేష్ తెలిపిన వివరాల మేరకు.. కడప జిల్లా బద్వేలు నుంచి కాకినాడ పోర్టుకు సుమారు 26 టన్నులు (545 బస్తాలు) రేషన్ బియ్యం లోడుతో తరలి వెళుతున్న లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్ ఎస్‌కే చాంద్ బాషా, క్లీనర్ పెరుమాళ్ల చినరాయుడును అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. లారీని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. రేషన్ బియ్యం లారీ పట్టుబడకుండా తప్పించుకునేందుకు అక్రమ రవాణాదారులు కొత్త ఎత్తుగడ వేశారు. వాస్తవానికి కడప జిల్లా బద్వేలు నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లే దారి నగర పరిధిలోని కాజ టోల్‌గేట్ మీదుగా రావాల్సి ఉంది. టోల్‌గేట్ వద్ద పోలీసుల తనిఖీలతోపాటు టోల్‌గేట్‌ను తప్పించుకునేందుకు లారీని గుంటూరు నుంచి నంబూరు మీదుగా దుగ్గిరాల–మంగళగిరి రోడ్డు మీదుగా జాతీయ రహదారికి చేరుకునేందుకు యత్నించగా సమాచారం అందుకున్న పోలీసులు ఆత్మకూరు కోకోకోలా కంపెనీ వద్ద లారీని స్వాధీనం చేసుకున్నారు.

కల్తీలేని విత్తనాలు, ఎరువులు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీలు మురుగుడు, మర్రి రాజశేఖర్
- వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్‌లతో కల్తీలకు అడ్డుకట్ట
- వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్ ప్రారంభం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు

మంగళగిరి: రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువులను అందించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావులు స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రూ.58లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్‌ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులకు కల్తీలేని ఎరువులు, పురుగుమందులు అందించి నాణ్యమైన ఉత్పత్తులను ప్రోత్సహించి మరింత ఆదాయాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అగ్రి టెస్ట్ ల్యాబ్ భవనం రూ.58లక్షలతో నిర్మించగా, మరో రూ.67 లక్షలతో అత్యాధునిక వసతులతో రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాటికి అడ్డుకట్ట వేసి నాణ్యమైన పంటలు పండించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కల్తీ లేకుండా సరఫరా చేసేందుకు ల్యాబ్ ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వ్యవసాయ రంగంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. నియోజకవర్గంలోని రైతులంతా పంటలు వేసే సమయంలో తమ భూములకు భూసార పరీక్షలను వైఎస్సార్ అగ్రి టెస్ట్ ల్యాబ్‌లలో చేయించుకోవచ్చునన్నారు. తొలుత అగ్రిటెస్ట్ ల్యాబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి, దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజి, వ్యవసాయ శాఖ జేడీ నున్నా వెంకటేశ్వర్లు, డీడీ పి రామాంజనేయులు, ఏడీఏ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి



నగరంలోని రాజీవ్ సెంటర్‌లో సర్వే నిర్వహిస్తున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు

మంగళగిరి: భవిష్యత్‌లో కూడా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకు అండగా నిలిచి గెలిపించుకోవాలని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. నగరంలోని రాజీవ్ సెంటర్‌లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించారు. కార్యక్రమంలో గంజి ఆనంద్, చింతక్రింది సాయి, సంగాబత్తుని సాయి, ఉప్పు మహేష్ పాల్గొన్నారు. రత్నాల చెరువులో పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బట్టు రవి, వ్యాసం అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. 20వ వార్డు సచివాలయం పరిధిలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 9వ వార్డులో యూత్ నాయకుడు ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షంషాద్ బేగం పాల్గొన్నారు.